


# బైండింగ్ ఫుట్

## ఈ టుటోరియల్ లో, ఉషా జానోమ్ బైండింగ్ ఫుట్ ని ఎలా ఉపయోగించాలో తెలుసుకుంటారు.




ఒక్క ఈజీ స్టెప్ లో త్వరగా బియాస్ టేప్ ని సమర్ధవంతంగా, ఎటాచ్ చేయాల్సొచ్చినప్పుడు ఈ పాదం చాలా ముఖ్యమవుతుంది. ఇదిగో ఇదే ఆ పాదం. ఇదెంత కాంప్లెక్స్ గా కనిపిస్తోందో చూడండి, అలాగే ఇది కొన్ని కాంప్లెక్స్ మడతలు, కుట్లు వంటివి కూడా చేస్తుంది. దీని ఇన్ బిల్ట్ ఫన్నెల్ ఫోల్డ్స్ మరియు గైడ్స్ గుడ్డ సూది దగ్గరకు వెళ్లటానికి ముందే అంచులని కలిపి ఉంచుతుంది. మీరు రకరకాలవి అంటే స్ట్రయిట్ స్టిచ్, జిగ్ జాగ్ లేదా అలంకార కుట్ల వంటివి కూడా కుట్టవచ్చు.

ఈ టుటోరియల్ కోసం మీకు ఉషా జానోమ్ బైండింగ్ ఫుట్ 8X8 ఇంచ్ ఫ్యాబ్రిక్ పీస్, ఒక అంగుళం వెడల్పున్న బియాస్ టేప్, ఇంకా దారాలు కావాలి.

బియాస్ టేప్ అంచులను 45 డిగ్రీల కోణంలో కత్తిరించుకోవాలి.

ఇప్పుడు ఇక్కడ బైండింగ్ ఫుట్ ఉంది, చూడండి ఇదే బైండింగ్ ఫుట్ భాగం. ఇది ఫన్నెల్, ఇక్కడే బియాస్ టేప్ ని ఇన్సర్ట్ చేస్తారు. బియాస్ టేప్ వెడల్పు రెండు అంచుల మధ్య ఉన్న వెడల్పుకి సమానంగా ఉండాలి, ఇదిగో ఇలా, 45 డిగ్రీల కోణంలో అంచుని కట్ చేయటానికి ఇదెంత ముఖ్యమో మీకిప్పుడు అర్ధమవుతుంది. ఇది టేప్ ఫన్నెల్లోకి సాఫీగా వెళ్లేందుకు సాయపడుతుంది.

మీకు ఖచ్చితంగా తెలియకపోతే, బియాస్ టేప్ ని లోపలికి పోనిచ్చి వెడల్పుని చెక్ చేసుకోండి. సాధారణ ప్రెస్సర్ ఫుట్స్ ని తొలగించి బైండింగ్ ఫుట్ ని పెట్టుకోవాలి.










పాదం కింద బియాస్ టేప్ ని పెట్టి పాదాన్ని దింపాలి. టేప్ మీద ఒక సాంపిల్ కుట్టు వేయాలి, కొంచెం దారాన్ని బయటికి లాగాలి, ఈ వీడియోలో చూపించినట్టుగా. కొంచెం దారాన్ని వదిలిపెట్టాలి. ఇప్పుడు మెషిన్ నుండి టేప్ ని తీసేయాలి.

ఇక్కడ మీరు చూస్తున్నట్టుగానే దారాన్ని లోపలికి పోనిచ్చి, బియాస్ టేప్ ఫన్నెల్ లోకి వెళ్ళేందుకు వీలుగా మెల్లగా లాగాలి.

బియాస్ టేప్ ని ఫన్నెల్ లోపల పెట్టిన తర్వాత, గుడ్డని గ్రూవ్ లో పెట్టాలి. ఇక్కడ... ఎలా చేస్తుందో చూడండి. ఈ విధంగా.

గుడ్డ గ్రూవ్ లోనే స్థిరంగా ఉండేలా చూసుకోవాలి. దానికి ఎదురుగా బియాస్ టేప్ ని పట్టుకోండి. పాటర్న్ సెలక్టర్ డయల్ని స్టిచ్ ఏ మీద సెట్ చేసుకోవాలి, స్టిచ్ లెంగ్త్ ని 2.5 మీద ఉంచుకోవాలి.

నెమ్మదిగా కుట్టటం మొదలుపెట్టాలి, గుడ్డకి ఎదురుగా బియాస్ టేప్ ని అలాగే పట్టుకొని ఉండేలా చూసుకోవాలి. గ్రూవ్ లో కుట్టేటప్పుడు గుడ్డని గైడ్ చేయాలి, ఫన్నెల్ వెంట టేప్ ని గైడ్ చేయాలి. మీరు కోరుకున్నట్లు పర్ఫెక్షన్ సాధించేంత వరకు మీరు ఇంకా ఇంకా మెరుగ్గా ప్రాక్టీస్ చేస్తూ ఉండాలి.

బియాస్ టేప్ చివరి వరకు కుట్టిన తర్వాత, గుడ్డని తీసి, దారాన్ని కట్ చేయాలి. రెండువైపులా ఉన్న బియాస్ టేప్ మిగిలిన ముక్కలని కూడా కట్ చేసేయాలి. మీ బైండింగ్ సిద్ధమైంది, అది కూడా వెంటనే. ఇది ఎంత నీట్ గా వచ్చిందో చూడండి.

సాధారణంగా బైండింగ్ కంబళ్ళు కుట్టేవారికి ఎంతో ఇష్టమైనది, వాటికే అది ఎక్కువగా అవసరమవుతుంది, కాకపోతే గుడ్డ అంచుల నుంచి పోగులు ఊడకుండా మూసి ఉంచాలనుకునే వాటిని దీనితో కుట్టవచ్చు. లుక్ కోసం, మీకు నచ్చని అంచులని దాచేందుకు, యాక్ససరీస్ ని, డ్రెసెస్ ని, ఇంకా మీకు నచ్చిన వాటిని అందంగా మలిచేందుకు దీన్ని ఉపయోగించకుండా ఉండాల్సిన అవసరంలేదు. అన్నిటికీ వాడుకోవచ్చు.

ఈ పాదంతో మీ గుడ్డల అందాన్ని ఎంత సునాయసంగా మార్చవచ్చో అని మీకు ఆశ్చర్యంగా ఉంటుంది. మీరు త్వరలోనే మీ చేతికి పని కల్పించటం మొదలుపెడతారు.